139

**II**

Total No. of Questions – 10
Total No. of Printed Pages - 4

Regd. No. | | | | | | | | | | |

**Part - III**
**TELUGU, Paper – I**
**(Modern Language)**

**Time : 3 Hours]** **[Max. Marks : 100**

సూచన : ప్రశ్న పత్రము ప్రకారము వరుస క్రమంలోనే సమాధానాలు రాయండి.

I. ఈ క్రింది పద్యములలో ఒక దానికి సమగ్ర వ్యాఖ్య రాయండి. 1 × 8 = 8

(1) నిండు మనంబు నవ్య నవనీత సమానము, పల్కు దారుణా
ఖండల శస్త్రతుల్యము జగన్నుత విప్రులయందు; నిక్కమీ
రెండును రాజులందు విపరీతము; గావున విప్రుఁడోపు, నో
పండతి శాంతుఁడయ్యు నరపాలుఁడు శాపము గ్రమ్మఱింపఁగన్.

(2) కులము గలుగు వారు గోత్రంబు గలవారు
విద్యచేత విఱ్ఱవీగు వారు
పసిడి గల్గువాని బానిస కొడుకులు
విశ్వదాభిరామ వినురవేమ.

II. ఈ క్రింది వానిలో రెండింటికి సందర్భ సహిత వ్యాఖ్యలు రాయండి. 2 × 4 = 8

(1) ఏనాఁట విందుమే యిట్టి పెండిండ్లు.

(2) తనయునిఁగనుఁగొను సంతోషమాత్మఁ గడలు కొనంగన్

(3) మత్స్యక్షాశయుల్; వీరి సన్మానింపందగుఁ

(4) కులుకుచుఁ దిరిగెద వెవరబ్బ సొమ్మని రామచంద్రా

**III.** ఈ క్రింది వానిలో ఒక దానికి 25 పంక్తులలో సమాధానము రాయండి. **1 × 7 = 7**

(1) బసవయ్య, గంగాంబికల పెండ్లి జరిగిన తీరును వర్ణించండి.

(2) ధ్రువుడి నగర ప్రవేశాన్ని వర్ణించండి.

(3) ఎందరో మహానుభావులు సంకీర్తనలోని త్యాగయ్య ప్రదర్శించిన భక్తిని వివరించండి.

**IV.** ఈ క్రింది వానిలో రెండింటికి 5 లేక 6 పంక్తులలో సంక్షిప్త సమాధానాలు రాయండి. **2 × 4 = 8**

(1) పోతన రచనలను తెలియచేయండి.

(2) అయుతుడు స్త్రీల గురించి ఏమని భావించాడు ?

(3) కంచర్ల గోపన్న విషయమై ప్రచారంలో ఉన్న అంశాలను వివరించండి.

(4) శతక లక్షణాలను తెలియచేయండి.

**V.** ఈ క్రింది వానిలో ఒక దానికి 25 పంక్తులలో సమాధానం రాయండి. **1 × 7 = 7**

(1) శారద కల్పలతకు రాసిన లేఖలో ఉన్న ముఖ్యాంశాలను తెలియచేయండి.

(2) చిత్రకళలు అంటే ఏమిటి ? వాటి స్వరూప స్వభావాలను గురించి వివరించండి.

(3) ఆది కవి పాఠ్యభాగ సారాంశాన్ని వివరించండి.

**VI.** ఈ క్రింది వానిలో రెండింటికి 5 లేక 6 పంక్తులలో సంగ్రహ సమాధానాలు రాయండి. **2 × 4 = 8**

(1) చిన్నయసూరి రచనలు పేర్కొనండి.

(2) సంస్కృతి అంటే ఏమిటి ?

(3) జానపద విజ్ఞానం అంటే ఏమిటో వివరించండి ?

(4) కన్నడ కవుల, తెలుగు కవుల బిరుదులలోని సామ్యాలను తెలపండి.

**VII.** (అ) ఈ క్రింది ప్రశ్నలకు ఏక వాక్య సమాధానాలు రాయండి. **5 × 1 = 5**

(1) ఉదంకునికి ప్రతి శాపం ఇచ్చింది ఎవరు ?

(2) తెలుగులో వెలువడిన తొలి స్వతంత్ర పురాణం ఏది ?

(3) ధ్రువునికి మంత్రోపదేశం చేసింది ఎవరు ?

(4) వింధ్యపర్వత గర్వాన్ని అణచివేసిందెవరు ?

(5) వేమన సమాధి ఎక్కడ ఉందని భావిస్తున్నారు ?

(ఆ) ఈ క్రింది ప్రశ్నలకు ఏక వాక్య సమాధానాలు రాయండి. $5 \times 1 = 5$

(1) పంచతంత్రం రచయిత ఎవరు ?

(2) గృహలక్ష్మి స్వర్ణ కంకణాన్ని తొలిసారిగా ఎవరు పొందారు ?

(3) జాతి జీవితం దేని వంటిది ?

(4) ఆంగ్లంలో పొడవు కథలను ఏమంటారు ?

(5) శ్రీమద్రామాయణ కల్పవృక్షం కర్త ఎవరు ?

VIII. (అ) ఈ క్రింది వానిలో మూడింటికి 20 పంక్తుల సమాధానం రాయండి. $3 \times 6 = 18$

(1) కావ్య హేతువులను వివరించండి.

(2) కావ్య ప్రయోజనాలను విశ్లేషించండి.

(3) శతకం, యక్షగాన ప్రక్రియలను వివరించండి.

(4) రసం అంటే ఏమిటో తెలిపి, రస సంఖ్యను వివరించండి.

(5) విభావానుభావాల గురించి తెలియచేయండి.

(6) సాత్త్విక భావాలను వివరించండి.

(ఆ) ఈ క్రింది ప్రశ్నలకు ఏక వాక్య సమాధానాలు రాయండి. $6 \times 1 = 6$

(1) కావ్యాలోకం గ్రంథ కర్త ఎవరు ?

(2) శ్రీ కాళహస్తీశ్వర శతక కర్త ఎవరు ?

(3) గద్య పద్యాలతో కూడుకున్న కావ్యాన్ని ఏమంటారు ?

(4) రస పదానికి ఋగ్వేదంలో గల అర్థాలేమిటి ?

(5) శృంగార రసానికి స్థాయి భావం ఏది ?

(6) సంచారీ భావాలకు మరొక పేరేమిటి ?

IX. (అ) క్రింది వానిలో ఒక దానికి లక్ష్య లక్షణ సమన్వయం చేయండి. $1 \times 5 = 5$

(1) శార్దూలము

(2) ఆటవెలది

(3) కందం

(ఆ) క్రింది ప్రశ్నలకు ఏక వాక్య సమాధానాలు రాయండి. **1 × 5 = 5**

(1) గణాలు ఎన్ని విధాలు ?

(2) నల – నగ – సల – భ – ర – త అనే గణాలను ఏమంటారు ?

(3) పద్యపాదంలోని మొదటి అక్షరాన్ని ఏమంటారు ?

(4) జాతుల్లో ప్రధానమైన పద్యం ఏది ?

(5) ద్విపద ఏ వర్గానికి చెందింది ?

**X.** (అ) ఈ క్రింది వానిలో ఒక దానికి లక్ష్య లక్షణ సమన్వయం చేయండి. **1 × 5 = 5**

(1) ఉల్లేఖాలంకారము

(2) వృత్యనుప్రాసాలంకారము

(3) అంత్యానుప్రాసాలంకారము

(ఆ) ఈ క్రింది ప్రశ్నలకు ఏక వాక్య సమాధానాలు రాయండి. **1 × 5 = 5**

(1) అర్థాలంకారాలు దేనిని ఆశ్రయించి ఉంటాయి ?

(2) ప్రకృతా ప్రకృతాలకు ధర్మైక్యం చెపితే అది ఏ అలంకారం ?

(3) రెండేసి వ్యంజనాల జంటలు వ్యవధానం లేకుండా ఆవృత్తమైతే అది ఏ అలంకారం ?

(4) ఒకే అర్థం గల పదాలు తాత్పర్య భేదం కలిగేటట్టు పునరావృత్తమైతే అది ఏ అలంకారం ?

(5) విడిచి పెట్టిన పదాన్ని తిరిగి స్వీకరిస్తే అది ఏ అలంకారం ?